ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
మెదక్ సంపుటి: 19 సంచిక : 168 సోమవారం 23, ఫిబ్రవరి 2026 పేజీలు: 06 వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com

MHR TV

# మూసీ ప్రక్షాళన కాదు.. ఇది రియల్ ఎస్టేట్ దోపిడీ




**పేదల ఇండ్లు కూల్చి.. మెగాకు భూములు కట్టబెట్టే కుట్ర**
**వందల కోట్లతో క్యాంపు ఆఫీసులకు పైసలెక్కడవి?**
**ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు ఇస్తున్నారు?**
**బాధితుల పక్షాన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం**
**మాజీ మంత్రి హరీశ్ రావు**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

మూసీ సుందరీకరణ కాదు.. ఇది రియల్ ఎస్టేట్ దోపిడీ అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ప్రభుత్వం వేసే ప్రతి అడుగు వెనుకా భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారమే అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఇండ్లు కోల్పోతున్న మధు పార్క్ అపార్ట్‌మెంట్ బాధిత కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, కేసీఆర్‌కు మధు పార్క్ అపార్ట్‌మెంట్‌తో మర్చిపోలేని అనుబంధం ఉందన్నారు. టీఆర్ఎస్ పార్టీ పాలసీ విజన్ డాక్యుమెంట్‌ను

..మిగతా 2లో

# మన సత్తా ప్రపంచానికి చాటిచెప్పాం

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్ గ్రాండ్ సక్సెస్**
**టెక్ దిగ్గజాలు భారత్ ఆవిష్కరణలు చూసి ఆశ్చర్యపోయారు**
**జంతువుల చికిత్స ట్రాకింగ్ లో మన వాళ్ల ప్రతిభ అమోఘం**
**పురాతన గ్రంథాల సంరక్షణకు ఏఐని ఉపయోగిస్తున్నాం**
**మన దేశం టెక్నాలజీలో దూసుకుపోతున్నది**
**ప్రపంచస్థాయిలో మనం ఉత్పత్తులు తయారు చేయాలి**
**మన సేవలు కూడా ప్రపంచస్థాయిలోనే ఉండాలి**
**మన్ కీ బాత్ లో ప్రధాని నరేంద్రమోడీ కీలక సూచనలు**



**న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):**

భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం 131వ 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో దేశంలోని యువత ప్రతిభ, కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగంలో అభివృద్ధి, అవయవ దానం అవగాహన, సైబర్ నేరాలపై అప్రమత్తత లాంటి అంశాలపై మాట్లాడారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్'ను విజయవంతంగా నిర్వహించినందుకు దేశ యువతను ప్రశంసించారు. ఈ సమిట్ ద్వారా ప్రపంచ నేతలు, టెక్ దిగ్గజాలు భారత్ ఆవిష్కరణలను చూసి ఆశ్చర్యపోయారని చెప్పారు. ముఖ్యంగా జంతువుల చికిత్స, ట్రాకింగ్‌కు ఏఐ వినియోగం మరియు

..మిగతా 2లో

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు

**తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడేది లేదన్న సీఎం రేవంత్**
**నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన**
**కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం**
**రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ**
**దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు.ఆదివారం ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై

..మిగతా 2లో





# ఆధారాలు అడిగితే హౌస్ అరెస్టులా?

**కామారెడ్డి ఘటన శాంతి భద్రతల వైఫల్యానికి నిదర్శనం**
**ఎంపీలు, ఎమ్మెల్యేల అరెస్ట్ ఎమర్జెన్సీని తలపిస్తోంది**
**ప్రజాస్వామ్య హక్కులపై బహిరంగ దాడి**
**బీజేపీ కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదు**
**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, (ప్రజాస్వరం):**

కామారెడ్డి ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నేత కాటిపల్లి వెంకట రమణారెడ్డిపై ఆధార రహితంగా ఆరోపణలు చేసి, ఆయన వాటిని నిరూపించాలని సవాల్ చేసిన వెంటనే హౌస్ అరెస్ట్‌కు పాల్పడటం ముమ్మాటికీ కక్షసాధింపు చర్యేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అనవసర ఆరోపణలు చేయడం, వాటికి సమాధానం ఇవ్వమంటే అధికారాన్ని దుర్వినియోగం చేసి అరెస్ట్‌లకు దిగడం దౌర్భాగ్యకరమని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

..మిగతా 2లో

# లొంగుబాటలో దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి

**తెలంగాణ పోలీసుల అదుపులో ఇద్దరు**
**సంచలనంగా మారిన లొంగుబాటు**
**డీజీపి ప్రకటనలో అంతర్యమిదేనా?**



**తెలంగాణ బ్యూరో ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డిలు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ అటవీప్రాంతం నుంచి తెలంగాణ స్పెషల్ ఇంటెలీజెన్స్ వర్గాల అదుపులోకి ఈ ఇద్దరు నేతలు వెళ్ళినట్లు సమాచారం. ప్రస్తుతం పోలీసుల అదుపులోనే ఉన్నట్లు చెబుతున్నారు. నేడో, రేపో ఈ ఇద్దరిని మీడియా ఎదుట ప్రవేశపెట్టే అవకాశం ఉంది. పెద్దపల్లికి చెందిన తిప్పిరి తిరుపతి విద్యార్థి దశలోనే అప్పటి పీపుల్స్ వార్

..మిగతా 2లో

# టీమిండియా చెత్త బ్యాటింగ్..

**సఫారీ చేతిలో భారత్ ఘోర పరాజయం**
**76 పరుగుల తేడాతో ఓటమి**
**187 రన్స్ లక్ష్య ఛేదనలో 111 పరుగులకే ఆలౌట్**
**బ్యాటింగ్‌లో ఘోర వైఫల్యం**
**పెద్దగా ఆకట్టుకోని బౌలర్లు**
**17 విజయాల జైత్రయాత్రకు బ్రేక్**
**నరేంద్ర మోదీ స్టేడియంలో మరో హార్ట్ బ్రేక్**



**అహ్మదాబాద్, (ప్రజాస్వరం):**

టీ20 వరల్డ్ కప్‌లలో భారత జట్టు కొనసాగిస్తున్న జైత్రయాత్రకు బ్రేక్ పడింది. గత వరల్డ్ కప్ నుంచి వరుసగా 17 విజయాలు, రెండు ట్రోఫీలతో దూసుకుపోతున్న టీమ్ ఇండియాకు ఘోర పరాభవం ఎదురైంది. గత వన్డే ప్రపంచ కప్ ఫైనల్ ఓటమిని మిగిల్చిన అదే నరేంద్ర మోదీ స్టేడియంలో భారత్ మళ్లీ తడబడింది. ఈ టోర్నీలో తొలిసారి ఛేజింగ్‌కు దిగి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. టీ20 ప్రపంచకప్ సూపర్ 8 తొలి పోరులో దక్షిణాఫ్రికా నిర్దేశించిన 187 పరుగుల లక్ష్య ఛేదనలో కేవలం 111 పరుగులకే ఆలౌట్ అయ్యి, ఏకంగా 76 పరుగుల తేడాతో భారత్ చిత్తుగా ఓడిపోయింది. ఎన్నో అంచనాలతో బరిలోకి

..మిగతా 3లో



# మూసీ ప్రక్షాళన కాదు.. ఇది రియల్ ఎస్టేట్ దోపిడీ

**మొదటిపేజీ తరువాయి**

ఇక్కడి వార్ రూముల్లో కూర్చునే తయారు చేశారన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక.. ఇక్కడ మంచినీళ్లు లేక మీరు అపార్ట్‌మెంట్ ఖాళీ చేసి వెళ్లిపోతామంటే, అప్పటికప్పుడు హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించి ప్రత్యేక పైపులైన్ వేశారన్నారు. కేసీఆర్ ఎప్పుడూ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఎలా పెంచాలి, ప్రజలకు ఎలా మేలు చేయాలని ఆలోచించారన్నారు. ఈ అపార్ట్‌మెంట్‌ను నిలబెట్టే ప్రయత్నం కేసీఆర్ చేస్తే.. కాంగ్రెస్ సర్కార్ మాత్రం జేసీబీలతో దీన్ని కూల్చే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసీ ప్రక్షాళనపై కనీస పాలసీ, ఒక విధానం లేదు.. పూటకో తీరుగా వ్యవహరిస్తున్నారన్నారు. మూసీని శుద్ధి చేయాలని అందరూ కోరుకుంటారు.. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అప్పట్లోనే రూ.3800కోట్లతో ఎస్టీపీలను నిర్మించి ఆ పని ప్రారంభించిందన్నారు. కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు తెచ్చి మూసీలోకి వదిలేందుకు డీపీఆర్‌లను కూడా కేసీఆర్ ప్రభుత్వం తయారు చేయించిందన్నారు. అప్పుడు మా ప్రభుత్వానికి ఏ ఒక్క ఇల్లూ కూల్చే ఆలోచన రాలేదన్నారు. అసలు కాంగ్రెస్ సర్కార్ ఏం చేసినా దాని వెనుక కచ్చితంగా రియల్ ఎస్టేట్ వ్యాపారమే ఉంటుందని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు గుంజుకుందామని ప్రయత్నం చేస్తే సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. ఎల్టీపీఎస్ భూములను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని ఆలోచన చేశారని మండిపడ్డారు. ఫార్మాసిటీ కోసం కేసీఆర్ 14,000 ఎకరాలు సేకరిస్తే.. దాన్ని ఫోర్త్ సిటీ అని పేరు మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడన్నారు. ఇప్పుడు మూసీ సుందరీకరణ పేరిట మీ ఇండ్లు కూల్చి, మీ భూములు లాక్కొని.. వాటిని అంబానీకో, అదానీకో, మెగా కృష్ణారెడ్డికో కట్టబెట్టాలని ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు. మేం మీ జేబులు నింపుకోవడానికి చేసే ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పూర్తిగా వ్యతిరేకం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకా హైదరాబాద్‌లో కట్టిన ఇల్లు ఒక్కటీ లేదు.. కూల్చిన బతుకులు, కూల్చిన ఇండ్లు తప్ప మరేమీ లేవు అన్నారు.

**డబ్బులన్నీ ఎక్కడి నుంచి వస్తున్నాయి?**

జూబ్లీహిల్స్‌లో రూ.100కోట్లతో సీఎం క్యాంపు ఆఫీస్, రూ.5కోట్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మూడో క్యాంపు ఆఫీస్ కట్టుకోవడానికి పైసలు ఎక్కడివి? అని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్లకు రూ.20వేల కోట్లు బిల్లులు ఇచ్చారని, ఇప్పుడు ఎవరి జేబులు నింపడానికి మూసీ ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు ఖర్చు పెడుతున్నారు? అని నిలదీశారు. ఈ డబ్బులన్నీ ఎక్కడి నుంచి వస్తున్నాయి? పేదలకు ఇవ్వమంటే మాత్రం రేవంత్ రెడ్డికి డబ్బులు ఉండవా? అన్నారు. మేం మూసీ శుద్ధికి వ్యతిరేకం కాదు.. ఎస్టీపీలు కట్టు, మురుగు నీరు రాకుండా చెయ్, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం పైపు లైన్లతో గోదావరి నీళ్లతో మూసీని శుద్ధి చెయ్.. కానీ మూసీ అభివృద్ధి పేరిట పేదల ఇండ్లు కూల్చడాన్ని మాత్రమే మేం వ్యతిరేకిస్తున్నామన్నారు. బాపు ఘాట్ వద్ద అహింసా మూర్తి గాంధీ విగ్రహం పెట్టి ఆరాధించాలి తప్పు.. ఆ విగ్రహం, నిర్మాణం పేరిట ప్రజల ఇండ్లు కూల్చుతూ, హింసాత్మక మార్గంలో భయాందోళనలకు గురిచేయడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో కచ్చితంగా వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, అప్పుడు ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని బాగు చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూముల రేట్లు పడిపోయాయన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పడిపోయిందని, ఎక్కడ చూసినా దోపిడీయే అని మండిపడ్డారు. హైడ్రా ముసుగులో దోపిడీ, మూసీ ప్రాజెక్టు విషయంలో దోపిడీ, ఫ్యూచర్ సిటీ పేరిట, సెంట్రల్ యూనివర్సిటీ పేరిట, భూముల అమ్మకాల పేరిట అంతా దోపిడీ చేస్తున్నారన్నారు. మేం కేవలం రాజకీయాల కోసం కాదు, ప్రజల కోసం, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసమే మేం మాట్లాడుతున్నాం.. ప్రభుత్వం భేషజాలకు, పట్టింపులకు పోకుండా.. మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పక్కనే ఓపెన్ ల్యాండ్స్ ఉన్నాయి, వాటిని డెవలప్ చేసుకోండి. అంతే కానీ మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను ఛిద్రం చేయకండి అని కోరారు. మీరెవరూ ఆందోళన చెందొద్దని, భయపడొద్దని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ అక్రమాలపై ఎంత దూరమైనా వెళ్తామని, బీఆర్ఎస్, కేసీఆర్ పక్షాన మీకు అండగా నిలబడి, చట్టపరంగా పూర్తి స్థాయి పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు అడిగితే హౌస్ అరెస్టులా?

**మొదటిపేజీ తరువాయి**



గేటును.. కాంగ్రెస్ నాయకులు తమ కారుతో ఢీకొట్టి ధ్వంసం చేయడం రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి ఉదాహరణ అని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళనకరమని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వం స్వయంగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటిపల్లికి సంఘీభావంగా కామారెడ్డికి వెళ్లేందుకు సిద్ధమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ హౌస్ అరెస్ట్ చేయడం తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తున్నదని కేంద్ర మంత్రి ధ్వజమెత్తారు. ఇది ప్రజాస్వామ్య హక్కులపై బహిరంగ దాడిగానే పరిగణిస్తున్నట్లు చెప్పారు. రాజకీయంగా రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను చూసి భయపడుతున్న కాంగ్రెస్ సర్కార్.. అధికారాన్ని ప్రతీకార రాజకీయాలకు వాడుకుంటోందని విమర్శించారు. ప్రజలు ఇస్తున్న తీర్పును జీర్ణించుకోలేక ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని కుట్రలు చేస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా విభేదాలు సహజమని, కానీ విపక్షాల గొంతు నొక్కివేయడం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొన్న అసహనానికి నిదర్శనమన్నారు. రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని పోలీస్ యంత్రాంగాన్ని, అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ.. భయపెట్టాలనుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, కాంగ్రెస్.. తాటాకు చప్పుళ్లకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. ఈ అరెస్టులు, బెదిరింపులతో తమను అడ్డుకోవాలన్న భ్రమలో నుంచి బయటకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయాలనే ప్రతి ప్రయత్నానికి ప్రజలే తగిన సమాధానం చెబుతారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు

**మొదటిపేజీ తరువాయి**

జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.



నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# మన సత్తా ప్రపంచానికి చాటిచెప్పాం

**మొదటిపేజీ తరువాయి**

పురాతన గ్రంథాల సంరక్షణకు ఏఐ ఉపయోగం ప్రపంచాన్ని ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.

'మన్ కీ బాత్' కార్యక్రమం భారత ప్రధాని నరేంద్ర మోదీ ద్వారా 2014 అక్టోబర్‌లో ప్రారంభమైంది. ఇది నెలవారీ రేడియో ప్రసారం, దీనిలో ప్రధాని దేశ ప్రజలతో సరాసరి మాట్లాడతారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించడం, సమస్యలు చర్చించడం, స్ఫూర్తిదాయక కథలు పంచుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. 131వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ఏఐ రంగంలో భారత్ అభివృద్ధిని ప్రముఖంగా ప్రస్తావించారు. "భారత్ కృత్రిమ మేధస్సు, అంతరిక్ష పరిశోధన, సెమీకండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ లాంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను వినియోగిస్తూ వేగంగా ముందుకు సాగుతోంది" అని అన్నారు. దేశ యువత తమ ఆవిష్కరణలతో భారత్ కీర్తిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు.

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్ గురించి మాట్లాడుతూ, ప్రధాని మోదీ ఈ సదస్సు ద్వారా ప్రపంచ నేతలు, టెక్నాలజీ సీఈవోలు భారత్ యువత ప్రతిభను స్వయంగా చూసే అవకాశం లభించిందని చెప్పారు. ఈ సమిట్ ఫిబ్రవరి 19 నుండి 22 వరకు భారత్‌లో జరిగింది. ఇందులో వివిధ దేశాల నుండి నిపుణులు, నేతలు పాల్గొన్నారు. సమిట్‌లో ప్రదర్శనలో రెండు భారతీయ ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఆకర్షించాయి. మొదటిది అమూల్ బూత్‌లో ప్రదర్శించినది. ఇది జంతువుల చికిత్సలో ఏఐ సహాయాన్ని వివరిస్తుంది. రైతులు తమ పాడి జంతువులను 24x7 ఏఐ సహాయంతో ట్రాక్ చేస్తున్నారు. రెండవది భారత సంస్కృతి సంబంధించినది. పురాతన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టులను సంరక్షించడానికి, ఆధునిక తరానికి అనుకూలంగా మార్చడానికి ఏఐను ఉపయోగిస్తున్నారు. ఈ రెండు ఆవిష్కరణలు చూసి ప్రపంచ నేతలు ఆశ్చర్యపోయారని ప్రధాని అన్నారు.

ఏఐ రంగంలో భారత్ వేగవంతమైన అభివృద్ధి గురించి మరిన్ని వివరాలు చూస్తే, ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ఏఐ మిషన్‌ను ప్రారంభించింది. ఇది సామాన్యులు, రైతులు, కార్మికులకు ఏఐ ప్రయోజనాలు అందించడానికి రూపొందించబడింది. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నిలేకని సమిట్‌లో మోదీ నాయకత్వాన్ని ప్రశంసించారు. "ఏఐను సామాన్యులు, రైతులు, కార్మికులకు ఉపయోగపడేలా మోదీ విజన్ అద్భుతం" అని అన్నారు. సమిట్‌లో ఏఐ టూల్స్‌ను 3.6 మిలియన్ రైతులకు వారాల్లోనే అందుబాటులోకి తీసుకురావడం భారత్ వేగాన్ని చూపిస్తుంది.

ప్రధాని మోదీ దేశంలోని తయారీదారులు, స్టార్టప్‌లకు సూచనలు చేశారు. ప్రపంచ స్థాయి నాణ్యతను దృష్టిలో పెట్టుకుని వస్తువుల ఉత్పత్తి, సేవలు అందించాలని కోరారు. భారత్ స్టార్టప్ ఇకోసిస్టమ్ వేగంగా వృద్ధి చెందుతోంది. ప్రస్తుతం భారత్‌లో 1.2 లక్షలకు పైగా స్టార్టప్‌లు ఉన్నాయి, వీటిలో చాలా ఏఐ, టెక్నాలజీ రంగాల్లోనివి. యువత ప్రతిభను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వివిధ స్కీమ్‌లు అమలు చేస్తోంది. అటల్ ఇన్నోవేషన్ మిషన్, స్టార్టప్ ఇండియా లాంటివి యువతకు సహాయం చేస్తున్నాయి.

సైబర్ నేరాలపై ప్రధాని మోదీ హెచ్చరికలు జారీ చేశారు. డిజిటల్ అరెస్టులు, డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఇటీవల సైబర్ క్రైమ్‌లు పెరిగాయి. ప్రజలు అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లకు లొంగకూడదు. ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీకి ప్రాధాన్యత ఇస్తోంది. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు.

కార్యక్రమంలో అవయవ దానం అంశాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. కేరళకు చెందిన 10 నెలల చిన్నారి అలిన్ షెరిన్ అబ్రహాం కథను గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అలిన్ బ్రెయిన్ డెడ్ అయిన తర్వాత, ఆమె తల్లిదండ్రులు అరుణ్ అబ్రహాం, షెరిన్ అన్ జాన్ అవయవాలు దానం చేయడానికి ముందుకు వచ్చారు. అలిన్ లివర్, రెండు కిడ్నీలు, హార్ట్ వాల్వ్, కార్నియాలు దానం చేశారు. దీంతో నలుగురు నుండి ఐదుగురు వ్యక్తుల జీవితాలు మెరుగుపడ్డాయి. "బిడ్డను కోల్పోయిన బాధలోనూ వారు తీసుకున్న నిర్ణయం అభినందనీయం" అని ప్రధాని అన్నారు. అలిన్ షెరిన్ దేశంలో అతి చిన్న వయస్సు అవయవ దాతగా మారింది. ఈ ఘటన దేశంలో అవయవ దానం అవగాహనను పెంచుతోంది.

అవయవ దానం గురించి మరిన్ని వివరాలు చూస్తే, భారత్‌లో అవయవ దానం రేటు తక్కువగా ఉంది. స్పెయిన్ లాంటి దేశాలతో పోలిస్తే, భారత్‌లో ప్రతి మిలియన్ పాపులేషన్‌కు 0.8 మాత్రమే దానాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (నోట్టో) ద్వారా అవగాహన కల్పిస్తోంది. అలిన్ కథ లాంటివి మరిన్ని దానాలను ప్రోత్సహిస్తాయి. ప్రధాని మరో రెండు కథలు పంచుకున్నారు. ఢిల్లీకి చెందిన లక్ష్మీ దేవి హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత 14 కిలోమీటర్ల కేదార్నాథ్ ట్రెక్ చేశారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన గౌరంగ్ బెనర్జీ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత హై ఆల్టిట్యూడ్ ట్రెక్ పూర్తి చేశారు. ఇవి అవయవ దానం శక్తిని చూపిస్తాయి.

కార్యక్రమంలో ప్రధాని మరిన్ని అంశాలు చర్చించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు సలహాలు ఇచ్చారు. మహా కుంభమేళా గురించి మాట్లాడారు. ఒడిశాకు చెందిన రైతు హిరోడ్ పటేల్ కథను ప్రస్తావించారు. రాజాజీ ఫెస్టివల్, టీ20 వరల్డ్ కప్‌లో భారత మూలాల ఆటగాళ్లు లాంటి అంశాలు కూడా చర్చించారు. మొత్తంగా, ఈ 131వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్ భారత్ అభివృద్ధి, సామాజిక అవగాహనలను హైలైట్ చేసింది. ప్రధాని మోదీ వ్యాఖ్యలు యువతకు స్ఫూర్తినిస్తాయి. దేశం టెక్నాలజీ, సామాజిక సంక్షేమంలో ముందుకు సాగుతున్నట్టు చూపిస్తాయి. అవయవ దానం లాంటి అంశాలు ప్రజల్లో మార్పు తెస్తాయి. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా రేడియో, టీవీ, ఆన్‌లైన్‌లో ప్రసారమైంది. (ఈ వార్తా కథనం వివిధ మూలాల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా రాయబడింది.




# లొంగుబాటలో దేవ్ జీ, మల్లా రాజిరెడ్డి

**మొదటిపేజీ తరువాయి**

పార్టీలో చేరి అంచెలంచెలుగా ఎదిగి ప్రధాన కార్యదర్శిగా ఎంపికైనట్లు చెబుతున్నారు. దళిత సామాజికవర్గానికి చెందిన తిరుపతిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అంశం పై ఆ పార్టీ లొంగిపోయిన నేతలే భిన్నభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రాంతం నుంచి మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఈ ఇద్దరు నేతలు లొంగిపోవడంతో ప్రధాన నాయకత్వమంతా అమరులుకావడమో? లొంగిపోవడమో? జరిగినట్లు భావించాల్సి వస్తోంది.

**డీజీపీ ప్రకటన ఉద్దేశ్యమిదేనా?**

కొద్ది రోజుల క్రితమే తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి చేసిన ప్రకటన అంతర్యమిదేనా? అనే చర్చ జరుగుతోంది. తెలంగాణలో మిగిలిన మావోయిస్టు నేతలు కూడా లొంగిపోవాలని, సీఎం రేవంత్ రెడ్డి మావోయిస్టుల లొంగబాటుకు సహకరిస్తున్నట్లు, వారికి పునరావాస చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనకు ముందే ఈ ఇద్దరు నేతల నుంచి ఏవైన సానుకూల సంకేతాలు వెలువడ్డాయా? అనే చర్చ ఇప్పుడు సాగుతోంది. అదే విధంగా ఆదిలాబాద్, మహదేవ్ పూర్ అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు తెలంగాణ పోలీసు బలగాలు భారీ ఎత్తున కూంబింగ్ నిర్వహించారు. ఇవన్నీ చూస్తే తెలంగాణ పోలీసులకు ముందస్తు సమాచారం ఉండచ్చంటున్నారు. తాజాగా లొంగిపోయిన ఆ పార్టీ నేత మల్లోజు వేణుగోపాల్ కూడా ఈ ఇద్దరు నేతలు లొంగిపోవాలంటూ ఆకాక్షించడం గమనార్హం. ఈ క్రమంలో దేవ్ జీ, రాజిరెడ్డి లొంగిపోయినట్లు తాజా సమాచారం బయటికి రావడం చర్చనీయాంశంగా మారింది.

**దామోదర్ కూడా ఉన్నారా? గణపతి జాడెక్కడ?**

దేవ్ జీ, రాజిరెడ్డి ఇద్దరు నేతలే లొంగిపోయారా? వీరి వెంట మరి కొంతమంది నాయకులున్నారా? అనే చర్చ సాగుతోంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దామోదర్ కూడా ఇటీవల మేడారం అటవీ ప్రాంతంలో సంచరించినట్లు పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఇదిలా ఉండగా మరో కీలక నేత ప్రస్తుతం పార్టీ ప్రధాన కార్యదర్శి నుంచి తప్పుకున్న గణపతి అలియాస్ ముల్పాల లక్ష్మణరావు ఎక్కడ ఉన్నారనేది కూడా ఆసక్తిరేపుతున్న ప్రశ్న. ఒక మైపు ముఖ్యనాయకులు లొంగుబాటలో ప్రయాణిస్తున్న క్రమంలో పెద్ద ఎత్తున సాయుధ బలగాలతో మరి కర్రెగుట్టల్లో ఆపరేషన్ ఎందుకు నిర్వహిస్తున్నారు .అక్కడ ఏ నాయకులున్నారనే ప్రశ్నలు, అనుమానాలు



వ్యక్తమవుతున్నాయి.

**నంబాల తర్వాత దేవ్ జీ**

మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజు ఎన్ కౌంటర్ అనంతరం ఆ పార్టీ మిలటరీ చీఫ్ గా వ్యవహరిస్తున్న పొలిట్ బ్యూరో సభ్యుడు దేవ్ జీని అండబాటులో ఉన్న సభ్యులు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికున్నారు. ఈ వార్తలు కొందరు లొంగిపోయిన పార్టీ నాయకులు దృవపరచగా, మరి కొందరు ఎన్నిక ఎప్పుడు జరిగిందో తెలియదని చెబుతూ వచ్చారు. ఈ క్రమంలోనే హిడ్మా ఎన్కౌంటర్ సందర్భంగా దేవ్ జీ కూడా పోలీసుల అదుపులో ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. విజయవాడలో అరెస్టైన 30 మంది మావోయిస్టుల్లో 9 మంది దేవ్ జీ సెక్యూరిటీ టీమ్ ఉన్నట్లు ఏపీ పోలీసులు ప్రకటించిన విషయం తెలిసిందే. ఏది ఏమైనా దేవ్ జీ, రాజిరెడ్డిల లొంగుబాటు నిజమైతే మావోయిస్టు పార్టీ అగ్రనాయకత్వమంతా చనిపోవడమో? లొంగిపోవడమో? .జరిగినట్లు అంచనా వేస్తున్నారు.


**మార్చి 31కి ముందే మావోయిస్టుల తుడిచివేత**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో ప్రారంభమైన అపరేషన్ కగార్ తుది దశకు చేరినట్లేనని భావిస్తున్నారు. కేంద్రం డెడ్ లైన్‌కు మరో 40 రోజుల సమయం ఉండగానే కీలక నేతలు సైతం లొంగుబాట పట్టడంతో అగ్రనాయకత్వాన్ని అంతమొందించడమో? లేదా లొంగుబాటు పట్టించడమో చేసినట్లేనని భావిస్తున్నారు. ముఖ్యంగా దండకారణ్యం కేంద్రంగా కార్యకలాపాలు చేసిన మావోయిస్టులపై కేంద్రబలగాలు పూర్తి పట్టుసాధించినట్లు చెబుతున్నారు. ఎవరైనా నాయకులు మిగిలిన ఉంటే ఈ నెలరోజుల సమయంలో ఎన్ కౌంటర్లలో తుడిచిపెట్టడమో? లొంగిపోవడమో? జరుగుతుందని భావిస్తున్నారు. కేంద్ర ప్రకటించిన తుది గడువుకు ముందే అమిషా విజయోత్సవం నిర్వహించే అవకాశం కూడా లేకపోలేదంటున్నారు. తాజాగా ఆయన శనివారం చేసిన ప్రకటన ఉదాహరణగా చెబుతున్నారు.

# వివాహ వేడుకలలో మాజీ మంత్రి సింగిరెడ్డి.

**వనపర్తి,ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ శుభ కార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఏదుల మండలం అనంతపురం గ్రామానికి చెందిన అశోక్ వివాహము గోపాల్ పేట మండల కేంద్రంలోని పద్మావతి గార్డెన్ లో వైభవంగా జరిగింది. వివాహానికి ఆయన హాజరై నూతన దంపతులకు ఆశీర్వదించారు. పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామానికి చెందిన గోవింద నాయుడు ఆహ్వానం మేరకు వారి కూతురుల పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొని బాలికల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, భారతి శంకర్ నాయుడు, జగన్నాథం నాయుడు, గోవింద నాయుడు, వడ్డే రమేష్, మధు, అంజి, వెంకటేష్, గిరి, పలువురు నాయకులు ఉన్నారు.






## కౌన్సిలర్ లీడర్ బాలయ్య వారసుడిగా రాణించిన జుంటుపల్లి వెంకటేష్

- **1969 లో తాత 2026 లో మనవడు**
- **57 యేండ్లకు తాత కుర్చీలో మనవడు, 20 యేండ్ల కళ సాకార సంబురం**


**తాండూర్ ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

తాండూర్ పట్టణంలోని ప్రస్తుత 19వ వార్డు కౌన్సిలర్ గా సీతారాంపేట్ కు చెందిన జుంటుపల్లి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు. ఇదే స్థానం నుండి 1967లో అప్పటి పాతతాండూర్ కలుపుకొని లీడర్ బాలయ్య జనతాదళ్ నుండి కౌన్సిలర్ గా ప్రాతినిధ్యం వహించారు. తరువాత జుంటుపల్లి సుదర్శన్ ఎన్నికల్లో పోటీలో ఉన్న అనుకున్న ఫలితం దక్కలేదు, తాత తండ్రుల రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న జుంటుపల్లి వెంకటేష్ చిన్నతనం నుండే జాతీయ భావాలతో 2001 నుండి 2004 వరకు ఏబివిపి అఖిల భారత విద్యార్థి పరిషత్ లో పనిచేశారు. ఎంఎస్పి విద్యార్థి నాయకుడిగా ఉన్నారు. 2004 నుండి విశ్వహిందూ పరిషత్ లో 2009 నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా నాయకుడిగా వరుసగా మూడుసార్లు భారతీయ జనతా పార్టీ తాండూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ అధికార ప్రతినిధిగా, జిల్లా కార్యదర్శిగా పని చేశారు. 2014 సంవత్సరంలో జన చైతన్య యువజన సంఘం స్థాపించి తాండూర్ పట్టణంలో గల మహనీయుల విగ్రహాలను శుభ్రపరుస్తూ వారి జయంతులను వర్ధంతులను కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు, ఏప్రిల్ 14 న తాండూర్ పట్టణంలో అంబేద్కర్ శోభయాత్ర కనుల వేడుక నిర్వహించారు. జనచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కళాశాలలో పేద విద్యార్థులకు స్వయంగా ఫీజులు చెల్లించి ఎంతోమందికి అండగా నిలబడి చదువుకు దగ్గర చేశారు. ప్రతి శివరాత్రికి భక్తులకు అల్పాహారం అందించడం, శివ స్వాములకు అల్పారాన్ని అందించడంలో ముందుండేవారు. ప్రతి వేసవికాలంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసి తాండూరు పట్టణానికి వచ్చినవారి దాహం తీర్చడంలో వారి సేవ గణనీయం, కరోనా కష్ట సమయంలో తమ వార్డుతోపాటు బస్తీలోని పేద కుటుంబాలకు దాదాపు 70 క్వింటాళ్ల బియ్యం స్వయంగా పంపిణీ చేశారు. కరోనా సమయంలో ఎన్నో కుటుంబాలకు అండగా నిలబడి నిత్యవసర సరుకులను పంపిణీ చేసి తోడై నిలిచినాడు. ఎందరో పేదింటి చెల్లెళ్ల కొంగుబంగార మై పుస్తెమెట్టలతో ఆర్థిక అండతో సొత అన్నగా నిలబడి పెళ్లిళ్లు చేశాడు. ఎంతటి కష్ట సమయం ఎదురైనా సేవకు వెనుకాడని ఆ ప్రజానాయకుడు 2014, 2020లో 19 వార్డు జనరల్ స్థానం నుండి భారతీయ జనతా పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి అతి స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారు. 2026, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో తాండూర్ శాసనసభ్యులు బియ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన సహకారంతో వెంకటేష్ జుంటుపల్లి అనే నేను...అంటూ...20 యేండ్ల కౌన్సిలర్ కళ నెరవేర్చుకున్నాడు, కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రేమించబడడే వారిలో ఒకడిగా స్నేహపూర్వకమైన వాతావరణంలో రానిస్తున్న, జుంటుపల్లి వెంకటేష్ మాట్లాడుతూ తన తాత లీడర్ బాలయ్య వారసత్వాన్ని రాజకీయ క్షేత్రంలో విజయవంతంగా సాగిస్తానని తన 19వ వార్డు సీతారాంపేట్, బృందావన్ కాలనీ, విశ్వంభర కాలనీతో పాటు పాత తాండూర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ స్థానిక ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పదంలో కాలనీని తీసుకువెళ్తానని కాలనీ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు.



## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి దుర్మార్గం

- **కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**




**కామారెడ్డి జిల్లా ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం):**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారుట్విటర్ వేదికగా శనివారం ఆయన కామారెడ్డి ఘటనపై స్పందించారు.రాష్ట్ర ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు సంధించారు కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఇదేనా మీ ప్రజా కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ట్విటర్ వేదికగా శనివారం ఆయన కామారెడ్డి ఘటనపై స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు సంధించారు.కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఇదేనా మీ ప్రజా పాలనా? అని ప్రశ్నించారు. వాదనలకు రాళ్లు,దాడులతోసమాధానం ఇస్తున్నారా?అని నిలదీశారు.రాజకీయ హింసను కాపాడొద్దు బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండింటినీ ఓడించగల ఏకైక పార్టీ బీజేపీ అయితే, ఇలాంటి ప్రతీకార రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కార్యాలయం కూడా సురక్షితంగా లేకపోతే, తెలంగాణలో సామాన్యుడి పరిస్థితి ఏమిటన్నారు.ముఖ్యమంత్రి కూడా అయిన హోంమంత్రి ఏం చేస్తున్నారని, రాష్ట్రంలో నిఘా బృందాలు ఏం ట్రాక్ చేస్తున్నాయని నిలదీశారు. ఎన్నికైన ప్రతినిధికి రక్షణ లభించకపోతే, ఎవరు చేస్తారన్నారు. ఏ ప్రభుత్వానికైనా శాంతిభద్రతలు కాపాడటం ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. రాజకీయ హింసను కాపాడటం ఆపాలని ప్రభుత్వానికి హితవు పలికారు

# టీమిండియా చెత్త బ్యాటింగ్..

**మొదటిపేజీ తరువాయి**

దిగినప్పటికీ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ప్లేయర్లు విఫలమయ్యారు. ముఖ్యంగా లక్ష్య చేధనలో ఏ దశలోనూ కనీస పోరాటం కనిపించలేదు. మరోవైపు, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు అద్భుత ఆటతీరు కనబర్చారు. గత టీ20 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా స్వల్ప స్కోరుకే 3 వికెట్లు కోల్పోయిన తరుణంలో అద్భుతమైన బ్యాటింగ్ చేసి 63 పరుగులతో రాణించిన డేవిడ్ మిల్లర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.

**తేలిపోయిన బ్యాటింగ్, బౌలింగ్**

ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌లో లీగ్ దశ పోరులో టీమిండియా వరుసగా 4 విజయాలు సాధించింది. అయితే, దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో మాత్రం బ్యాటర్లు తేలిపోయారు. భారీ లక్ష్య చేధనలో తొలి ఓవర్‌లోనే మంచి ఫామ్‌లో ఉన్న ఇషాన్ కిషన్ ఔటయ్యాడు. ఆఫ్ స్పిన్నర్ మార్క్రామ్ బౌలింగ్‌లో డకౌట్‌గా వెనుదిరగడంతో భారత్ పతనం మొదలైంది. వన్ డౌన్‌లో వచ్చిన తిలక్ వర్మ (1) అనవసర షాట్‌కు ప్రయత్నించి వికెట్ సమర్పించుకున్నాడు. డాషింగ్ ఓపెనర్ అభిషేక్ (15) మరోసారి దారుణంగా విఫలమయ్యాడు. ఇబ్బంది పడుతూ చివరకు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. సూర్యకుమార్ యాదవ్ (18), వాషింగ్టన్ సుందర్ (11), శివమ్ దూబె (42), హార్దిక్ పాండ్యా (18), రింకూ సింగ్ (0), అర్షదీప్ సింగ్ (1), వరుణ్ చక్రవర్తి (0, నాటౌట్), బుమ్రా (0) చొప్పున స్వల్ప స్కోర్లకే ఔటయ్యాడు. సఫారీల బౌలర్లను ఎదుర్కోలేక ఆపసోపాలు పడ్డారు. పరుగులు రాబట్టడానికి తెగఇబ్బంది పడ్డారు. ఆరంభంలో 51 పరుగులకే 5 వికెట్లు పడ్డాయంటే ఎంత పేలవంగా ఆడారో అర్థం చేసుకోవచ్చు. చెప్పుకోదగ్గ పార్టనర్‌షిప్ ఒక్కటి కూడా నెలకొల్పలేకపోయారు. మరోవైపు, దక్షిణాఫ్రికా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. స్పిన్నర్లు సమష్టిగా రాణించారు. మార్కో యన్సెన్ 4, కేశవ్ మహారాజ్ 3, కార్బిన్ బాష్ 2, మార్క్రమ్ 1 చొప్పున వికెట్లు తీశారు. కానీ, ఇదే పిచ్‌పై భారత బౌలర్లు పెద్దగా ఆకట్టుకోలేకపోయారు. పేసర్లు బుమ్రా, అర్షదీప్ చక్కటి ఆరంభాన్ని అందించినప్పటికీ, ఆ తర్వాత ప్రభావం చూపలేకపోయారు. దీంతో, మిల్లర్ అద్భుత ఆటతీరుతో సఫారీలో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 187 పరుగుల భారీ స్కోర్ సాధించారు. భారత



బౌలర్లలో బుమ్రా 3, అర్షదీప్ 2, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబె చెరో వికెట్ తీశారు.

**సెమీస్ సమీకరణం ఇదే**

దక్షిణాఫ్రికా చేతిలో ఓడిపోవడంతో టీమిండియా సెమీఫైనల్ అవకాశాలు చర్చనీయాంశమయ్యాయి. సెమీస్ స్థానాన్ని ఖాయం చేసుకోవాలంటూ తదుపరి రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ కచ్చితంగా గెలవాల్సి ఉంటుంది. ఒకవేళ ఒక్క మ్యాచ్‌లోనే గెలిస్తే అవకాశాలు సంక్లిష్టంగా మారతాయి. ఇతర జట్ల ఫలితాలు, నెట్ రన్ రేట్‌పై ఆధారపడాల్సి వస్తుంది. సాధారణంగా ఏ జట్టు 2 మ్యాచ్‌ల్లో గెలిచినా 4 పాయింట్లతో సెమీస్ అవకాశం దాదాపు ఖరారవుతుంది. అయితే, అనూహ్యంగా మూడు జట్లు 4 పాయింట్లు సాధిస్తే నెట్ రన్ రేట్ కీలకమవుతుంది. భారత్ తన తదుపరి మ్యాచ్‌ల్లో ఫిబ్రవరి 26న చెన్నైలో జింబాబ్వేని, మార్చి 1న కోల్‌కతాలో వెస్టిండీస్‌ని ఢీకొట్టనుంది.

## శివాజీ జయంతి అలంకరణల తొలగింపు...
## శంబిపూర్‌లో ఆగ్రహ జ్వాల



- **"జెండాలు,తోరణాలు తీసివేతపై మున్సిపల్ అధికారులను గ్రామస్తుల నిలదీత"**

**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

ండిగల్ సర్కిల్ పరిధిలోని శంబిపూర్ గ్రామంలో శివాజీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అలంకరణలు వివాదానికి దారితీశాయి. గ్రామ బస్టాండ్ వద్ద శివాజీ మహారాజ్ విగ్రహం చుట్టూ తోరణాలు, జెండాలతో పండుగ వాతావరణాన్ని గ్రామస్తులు సృష్టించారు. గ్రామస్థుల వాదన ప్రకారం, ఈ కార్యక్రమం ఏ రాజకీయ పార్టీకి సంబంధించకుండా సంప్రదాయబద్ధంగా నిర్వహించామని తెలిపారు. అయితే మున్సిపల్ అధికారులు పోలీసుల సహాయంతో శివాజీ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన తోరణాలు,జెండాలను తొలగించడంతో గ్రామంలో ఆగ్రహ వాతావరణం నెలకొంది. "శివాజీ జయంతి రోజున జెండాలు, తోరణాలు లేకుండా ఎలా జరుపుకోవాలి? పండగకు రంగులుండకపోతే ఉత్సాహం ఎలా వస్తుంది?" అంటూ శంబిపూర్ గ్రామస్తులు మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన క్యాసరాం రాజు, శ్రీనివాస్, గణేష్, హన్మంత్, భాస్కర్ తదితరులు అధికారుల చర్యలను ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం








కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. మరోవైపు, మున్సిపల్ వర్గాలు అనుమతులు, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని పేర్కొన్నట్లు సమాచారం. గ్రామంలో పరిస్థితి ప్రస్తుతం ప్రశాంతంగానే ఉన్నప్పటికీ,ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.




## కన్నుల పండుగగా ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం

- **ఆడి పాడిన చిన్నారులు**

**గండిపేట ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

మణికొండ, పుప్పాలగూడలోని ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. స్థానిక మదుర బ్యాంకెట్ హాల్లో జరిగిన యాన్యువల్ డే సెలబ్రేషన్స్ లో పాఠశాల చిన్నారులు ఆడి పాడారు. ప్రిన్సిపాల్ కె సబిత దగ్గరుండి కార్యక్రమాలను నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి మెడల్స్ బహూకరించారు. పీ పీ 2 పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించి సర్టిఫికెట్ లు అందచేశారు. ముఖ్య అతిథి గా వచ్చిన ఈ జీ ఎస్ కిడ్స్ స్కూల్ (నాగారం ) నిర్వాహకులు బెంజిమెన్ పాల్, ఎస్తేర్ పాల్ చిన్నారులకు ప్రాథమిక విద్య చాలా ముఖ్యమైనదని అన్నారు. చిన్నప్పుడు వారు నేర్చుకున్న చదువు పెద్దగైన తరువాత కూడా గుర్తిండిపోతుందన్నారు. చిన్నప్పటి నుంచే ప్రాక్టికల్ విద్యాబోధన మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లు డి.శాంతి రాజ్, బి.రవీందర్, పాఠశాల నిర్వాహకుల కుటుంబ సభ్యులు బత్తుల షాలిని, డేవిడ్ రాజు, పమ్మి రాజు, నళిని, ఉపాధ్యాయులు ఏ శ్వేత, జి అర్పణ, లక్ష్మీశ్రీ, ప్రభా శ్రీ, స్వర్ణలత, మార్కెటింగ్ ఇంచార్జ్ అనిల్ లు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేకు ప్రాణహాని ఉంది..: బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు

**కామారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం):**

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి ప్రాణహాని ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సాయంత్రం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడు కారుతో వచ్చి.. వందల మంది పోలీసుల కళ్లుగప్పి శనివారం నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు కారుతో వచ్చి క్యాంప్ కార్యాలయంపై దాడికి యత్నించాడని చిన్న రాజులు అన్నారు. జిల్లా కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి ప్రాణహాని ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సాయంత్రం జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

**కాంగ్రెస్ నాయకుడు కారుతో వచ్చి..**

వందల మంది పోలీసుల కళ్లుగప్పి శనివారం నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు కారుతో వచ్చి క్యాంప్ కార్యాలయంపై దాడికి యత్నించాడని చిన్నరాజులు అన్నారు. జిల్లా ఎస్పీ



సూచనతో ఎమ్మెల్యే ఇంట్లోనే ఉంటే కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారం మాట్లాడారని తెలిపారు. తమ ఎమ్మెల్యేపై ఈగ వాలినా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులకు నీతి, నిజాయితీ ఉంటే సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ వద్దకు డాక్యుమెంట్లతో వచ్చి ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ చేశారు. తప్పు ఉంటే కలెక్టర్ ఎదుటే స్పీకర్కు ఫోన్ చేసి రాజీనామా ఇస్తానని ఎమ్మెల్యే ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. కలెక్టర్ కార్యాలయం వద్దకు వచ్చి సమస్య పరిష్కరించాలని, ఇక్కడితో ఈ అంశాన్ని ముగించాలని సూచించారు. కాదు కూడదు ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తామంటే తాము కూడా సిద్ధంగా ఉంటామని చెప్పారు. తమ ఎమ్మెల్యేకు ప్రాణహాని ఉందని, ఆయనకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. రక్షణ కల్పించకుండా తాత్సారం చేస్తే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవముగా శ్రీ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం


**వేటపాలెం ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం)**

వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట పంచాయితీ బాపయ్య నగర్ లో శ్రీ అభయ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేలాది మంది భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్ర ఉద్ధరణ తో ఉదయం 10 గంటల 18 నిమిషములకు ప్రతిష్ట కార్యక్రమం ఘనముగా జరిగినది. నిన్నటి రోజున ఆలయం ప్రాంతం నుండి విగ్రహం తో భారీ ఊరేగింపు తోటి సమీప గ్రామములో పురవీధులు లో ఊరేగింపు కార్యక్రమం భక్తులు సమక్షంలో ఘనంగా జరిగింది. దారిపొడుగున వేలాది మంది భక్తులు హారతులు కానుకలు ఇస్తూ సాధర స్వాగతం పలికినారు. కోలాట సమాజం వారిచే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. శనివారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలో గణపతి పూజ, స్తోత్ర పారాయణం వంటి కార్యక్రమంలో జరిగినవి. అంతేకాకుండా ప్రతిష్టకు ముందు స్వామివారిని జలదివాసం, దాన్య దివాసం, శయ్యాధివాసం వంటి పూజలు చేయడం జరిగినది. ఈ రోజున ప్రతిష్ట సందర్భంగా గణపతి పూజ చిందురు పూజ ఆకు పూజ, శని దోష, భయాలు తొలగే పూజ,స్తోత్ర పారాయణం నైవోద్యం చెల్లించే వంటి కార్యక్రమాలతో పాటు ప్రత్యేక హోమం కార్యక్రమం కూడా చేయడం జరిగినది. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నటువంటి దాతలు కోడూరీ కిరణ్ కుమార్, తిరుమల శెట్టి కోటేశ్వరరావు, దొగుపర్తి మల్లికార్జున రావు, చల్లా జనార్ధన రావు వారి కుమారుడు, ఆక్వా ట్రేడర్స్ తిరుమల రావు గారి కుమారుడు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ ప్రతిష్టా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. వేదపండితుల మంత్ర ఉద్ధరణ తో , జై హనుమాన్ భక్తుల నినాదాలతో ఆలయ గర్భగుడిలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనముగా జరిగినది ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారు దర్శనము కొరకు వచ్చిన ప్రతి ఒక్కరికి తీర్ధ ప్రసాదములు మరియు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమల శెట్టి కోటేశ్వరావు అమీరీ శెట్టి వెంకటేశ్వర్లు, పోలకం చంద్రశేఖర్ గుత్తి సురేష్ కర్ణ పోలయ్య బండ్ల బాబు, శ్రీను,మాచర్ల వీర శివాజీ అమరా మణి బాబు , దోగుపర్తి శ్రీనివాసరావు, డోగుపర్తి రాజేష్, దోగుపర్తి భీమయ్య, వెంకటేశ్వర్లు వెంకట్రావు బాచిన కిరణ్, పిచ్చుక భార్గవరావు,దేవన గంగాధర్ రావు,త్రినాథ్,మెకానిక్ శివ మరియు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

## నో హెల్మెట్ నో పెట్రోల్ కలెక్టర్ ఆదేశం

- కలెక్టర్ హనుమంతరావు

**వలిగొండ ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**




యాదాద్రి భువనగిరి జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు కలెక్టర్ హనుమంతరావు కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చారు. ఇకపై హెల్మెట్ లేని బైక్లకు పెట్రోల్ పోయకూడదని బంక్ యాజమాన్యాలను ఆదేశించారు. ప్రతి బంక్ వద్ద హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించా నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్య తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించి సహకరించాలని కోరారు.

## బుల్కపూర్ మునిసిపల్ ప్రజలా ఆగ్రహం

**శంకర్ పల్లి,ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

శంకర్ పల్లి మునిసిపాలిటీ పరిధిలోని గ్రామం బుల్కపూర్ మెయిన్ రోడ్డు పైన మిషిన్ భగీరథ పైపు పగిలి నెలల తరబడి నీరు వృధాగా పారుతున్న అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. ప్రజలా త్రాగునిటీ అవసరాల కోసం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మిషిన్ భగీరథ పథకం నీరు ఇలా రోడ్ల పై వృధాగా పారుతుండటం అధికారుల నిర్లక్షానికి నిదర్శనంగా మారింది స్థానికులు మండిపడుతున్నారు పగిలిన పైపులోంచి నిరంతరం రోడ్డు పైన పారుతున్న నీరు స్కూల్ కి వెళ్తున్న పిల్లలకు, కాలేజీ పిల్లలకు, ప్రయాణికునికులకు దీంతో గ్రామ ప్రజలు ఇబంధులు ఎదుర్కొంటున్నారు ఈ పరిస్థితి ని గమనించిన స్థానిక వాసులు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చిన వారు చూసి చూడనటుగా వ్యవహారిస్తున్నారు నెలలుగా నీరు వృధాగా పారుతుండటం ప్రజలు ఇబంధులు పడుతున్న సంబంధిత అధికారులు ఏ మాత్రం పటించుకోకపోవడం బాధాకరంగా స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం కొత్తగా గెలిచిన కౌన్సిలర్ లు తక్షణమే పగిలిన మిషిన్ భగీరథ పైపును మరమ్మతు చేయాలని స్థానిక వాసులు మాట్లాడుతున్నారు.



# సర్కిల్‌గా మారింది...కానీ మారని టౌన్ ప్లానింగ్ తీరు?

- దూలపల్లి న్యూ స్టీల్ సిటీలో జీరో పర్మిషన్ షెడ్లు జోరు...అధికారులు మౌనం ఎందుకు?
- టౌన్ ప్లానింగ్ కార్యాలయం పని చూస్తుందా? లేక కుర్చీలకే పరిమితమా?
- చట్టం అందరికీ సమానమైతే...ఇక్కడ ఎందుకు అమలు కావడం లేదు?

**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం):**




కొంపల్లి మున్సిపాలిటీ నుంచి సర్కిల్‌గా అప్‌గ్రేడ్ అయిన తర్వాత పాలన ప్రజలకు చేరువవుతుందని ఆశించారు. కొన్ని డివిజన్లు కొంపల్లి సర్కిల్‌లో విలీనం కావడంతో పర్యవేక్షణ కట్టుదిట్టం అవుతుందని భావించారు. అయితే నేలమీద పరిస్థితులు మాత్రం భిన్నంగా కనిపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొంపల్లి సర్కిల్ పరిధిలోని దూలపల్లి న్యూ స్టీల్ సిటీలో అక్రమ షెడ్ల నిర్మాణాలు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీరో పర్మిషన్‌తో పదుల సంఖ్యలో షెడ్లు నిర్మాణం జరుగుతున్నాయని గతంలో వార్తలు వెలువడినా, సంబంధిత అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

స్థానికుల విమర్శలు మరింత తీవ్రంగా ఉన్నాయి."అసలు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో అధికారులకు తెలియదా? లేక తెలిసినా పట్టించుకోవడంలేదా?" అని ప్రశ్నిస్తున్నారు.

**ప్రజలు నిలదీస్తున్న ప్రశ్నలు**

జీరో పర్మిషన్ షెడ్లపై ఎన్ని నోటీసులు జారీ చేశారు?గత 20 రోజులుగా ఎలాంటి చర్యలు ఎందుకు కనిపించలేదు? ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు జరిగినాయా? అక్రమ నిర్మాణాలపై అధికారిక వివరాలు ఎందుకు వెల్లడించడం లేదు?

టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకుండా కార్యాలయాలకే పరిమితమైపోయారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

"అక్రమ నిర్మాణదారుల పనులకా? లేక ప్రభుత్వ బాధ్యతకా?" అనే ప్రశ్నలు కూడా బహిరంగంగానే వినిపిస్తున్నాయి.






కొంపల్లి సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, వాటిపై గత కొన్ని వారాలుగా స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది అని విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాల పైన చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే మరి...

## ఏసీబీ అలజడి మధ్య అక్రమ పనులకు గ్రీన్ సిగ్నల్?




- అక్రమ షెడ్ నిర్మాణం వెనుక 'పవర్'ఎవరిది?
- అక్రమ షెడ్ వెనుక అసలు కథ ఏమిటి?"
- ఏసీబీ రైడ్ల మధ్యే బహదూర్‌పల్లిలో అక్రమ షెడ్ దూసుకుపోతుందా?

**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**




దుండిగల్ సర్కిల్‌లో ఇటీవల జరిగిన ఏసీబీ దాడులతో అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమైన నేపథ్యంలో,అదే సమయంలో బహదూర్‌పల్లి పరిధిలో అక్రమ నిర్మాణం వేగంగా కొనసాగుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ముఖ్యంగా బహదూర్ పల్లి టెక్ మహేంద్ర ఎదురుగా జీరో అనుమతులతో భారీ షెడ్ నిర్మాణం జరుగుతుండటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. స్థానికుల సమాచారం ప్రకారం, ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే నిర్మాణదారుడు పనులను రాత్రింబవళ్లు కొనసాగిస్తున్నాడు. ఈ నిర్మాణం వెనుక అధికార పార్టీకి చెందిన ఓ నేత ఉన్నారనే గుసగుసలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో అధికారుల మౌనం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే ఈ అక్రమ షెడ్‌పై అనేక వార్తా కథనాలు వెలువడినా, సంబంధిత శాఖల నుంచి ఎలాంటి కఠిన చర్యలు కనిపించలేదు. ఏసీబీ దాడుల నేపథ్యంలో అధికారులందరూ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దీనిని అదునుగా చేసుకున్న నిర్మాణదారుడు షెడ్ నిర్మాణం పనులు పూర్తి చేస్తుండడం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

**స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు....**

అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ నిర్మాణంపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారా?లేక రాజకీయ ఒత్తిళ్లకు లోనై వెనుకడుగు వేస్తారా? దుండిగల్ సర్కిల్‌లో అవినీతి ఆరోపణల మధ్య జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణం వ్యవహారం ఇప్పుడు ప్రజల్లో ఆసక్తికర చర్చగా మారింది. అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారా? లేక మౌనం కొనసాగిస్తారా? వేచి చూడాల్సిందే.






## యెండల లక్ష్మీనారాయణ అరెస్ట్

**కామారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో పోలీసులు బాధితుల పక్షాన నిలువకుండా రాజకీయ ఒత్తిడికి తలొగ్గి బాధితులపైనే అక్రమంగా వేధింపులకు పాల్పడుతున్నారని బిజేపీ శాసన సభ పక్ష నేత,బాన్సువాడ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎండల లక్ష్మీ నారాయణ మండిపడ్డారు.బాన్సువాడ పట్టణంలో జరిగిన ఘర్షణల నేపథ్యంలో గాయపడిన కార్యకర్తలను పరామర్శించేందుకు బాన్సువాడ బయలుదేరిన ఆయనను మార్గమధ్యంలో అంకోల్ గ్రామంలో అరెస్ట్ చేసి నిజామాబాద్ లో ఉన్న వారి ఇంటికి తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో హిందువులపైన దాడులు పెరిగాయన్నారు. దానిలో భాగంగానే బాన్సువాడ పట్టణంలో హిందువుల పైన రాళ్లదాడులు జరిగితే,దాడులు చేసిన వారిని వదిలేసి అక్రమంగా అరెస్టు చేసి హిందువులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.హిందూవుల పైన రాళ్ళదాడులకు పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని, అత్యంత కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో బాన్సువాడ నియోజకవర్గ మొత్తం ఎక్కడికక్కడ నిరసనలు పెళ్ళుబుకుతాయని ఆయన పోలీసులను హెచ్చరించారు.

## "కుల దౌర్జన్యంపై మౌనం ఎందుకు?" ప్రత్యర్థులపై ఎండి ముస్తఫా సూటి ప్రశ్న

- "మాటల్లో సామాజిక న్యాయం... కానీ ఘటనలప్పుడు నిశ్శబ్దం ఎందుకు?" – తెలంగాణ జాగృతి నేత ఘాటైన స్పందన

**షాద్ నగర్,ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**




కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన పసిపాప మృతి ఘటనపై తెలంగాణ జాగృతి ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి ముస్తఫా తీవ్రంగా స్పందించారు. కుల వివక్ష నేపథ్యంలో జరిగిన ఈ దాడిపై కొంతమంది రాజకీయ నాయకులు మౌనం పాటించడం ఆశ్చర్యకరమని ఆయన వ్యాఖ్యానించారు. "సామాజిక న్యాయం గురించి పెద్ద పెద్ద ప్రసంగాలు చేసే వారు, ఇలాంటి ఘటనలప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు? అమాయక శిశువు ప్రాణాలు పోవడం చిన్న విషయం కాదు" అని ఆయన ప్రశ్నించారు. దోషులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని, కేసును వేగంగా విచారించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి భద్రత, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. "ఇది రాజకీయాల విషయం కాదు... ఇది మానవత్వం విషయం. ఎవరు మౌనం పాటించినా, మేము న్యాయం కోసం గళమెత్తుతాం" అని ఎండి ముస్తఫా స్పష్టం చేశారు. ఈ ఘటనపై అన్ని వర్గాల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# కామారెడ్డిలో ఎమ్మెల్యే నివాసం పై కాంగ్రెస్ పార్టీ దాడి సహించం

- ప్రజాస్వామ్యంపై దాడులకు బీజేపీ తలవంచదు.
- బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి.



**వనపర్తి,ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం):**

కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర నాయకుడు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక ప్రజాప్రతినిధి ఇంటిపై దాడి చేయాలనే ప్రయత్నం అధికార కాంగ్రెస్ అహంకారం, దుర్మార్గపు రాజకీయాలకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభేదాలు సహజమే గానీ, వాటిని హింసాత్మక చర్యలతో వ్యక్తపరచడం అత్యంత ఖండనీయమని స్పష్టం చేశారు. వెంకటరమణారెడ్డి విసిరిన రాజకీయ సవాల్‌ను ఎదుర్కొనే ధైర్యం లేక, ఆయన ఇంటి వద్దకు రౌడీ మూకలను పురమాయించడం కాంగ్రెస్ ప్రతీకార రాజకీయానికి అద్దం పడుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో చర్చలతో, వాదనలతో ముందుకు రావాల్సిందిపోయి బెదిరింపులు, దాడుల మార్గాన్ని ఎంచుకోవడం కాంగ్రెస్ అసహనాన్ని బహిర్గతం చేస్తోందన్నారు. కామారెడ్డిలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను ప్రజలు ఓడించడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ప్రజాభిమానాన్ని కోల్పోయిన కాంగ్రెస్, ఇటీవల మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీని ఒంటరిగా ఎదుర్కోలేక కక్ష సాధింపుల రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేసి, కేసులు పెట్టించి, నాయకులను బెదిరించడం ద్వారా ప్రజల్లో భయం సృష్టించాలని కాంగ్రెస్ యత్నిస్తోందని ఆరోపించారు. అయితే ఇలాంటి బెదిరింపులకు బీజేపీ నాయకులు భయపడరని, ప్రజల సమస్యలపై మరింత గట్టిగా పోరాడుతామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలను కాంగ్రెస్ తక్షణం నిలిపివేయాలని, దాడికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బీజేపీ శాంతి, ప్రజాస్వామ్య పద్ధతులకే కట్టుబడి ఉంటుందని, హింసాత్మక రాజకీయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తలవంచదని మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి స్పష్టం చేశారు.

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి


- అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(ప్రజా-స్వరం):**

మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం పై దాడి చేసి ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం పై దాడి చేయడం అంటే రాజ్యాంగం పై దాడి చేయడమే. కొంతమంది ఉన్మాద భావజాలం కలిగిన వాళ్లు ఈ పిరికిపంద చర్యకు పాల్పడ్డారు. దాడులు చేసినంత మాత్రాన అంబేద్కర్ ఆలోచన విధానం ఆగదు. ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీలు అన్ని రంగాలలో భాగస్వాములు కావడానికి అంబేద్కర్ కారణం. అలాంటి మహనీయుడు పై విషం చిమడం సరైనది కాదు. ఈ దేశానికి అంబేద్కర్ ఆలోచన విధానమే శరణ్యం. కాబట్టి విగ్రహం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.






# వివాహ, గృహప్రవేశ శుభకార్యాల్లో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి.

**వనపర్తి,ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం):**

పార్లమెంటు మాజీ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం వనపర్తి నియోజకవర్గంలో జరిగిన శుభకార్యాలలో పాల్గొన్నారు. శ్రీరంగాపూర్ మండలం జానం పేట గ్రామానికి చెందిన మాధవ రెడ్డి కుటుంబంలో జరిగిన కార్తీక్ కుమార్ రెడ్డి-పావని వివాహ వేడుకకు మాజీ పార్లమెంటు సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. కిషోర్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.



ఈ సందర్భంగా వధూవరులపై అక్షింతలు వేసి దీవించిన ఆయన, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వివాహం రెండు మనసుల కలయిక మాత్రమే కాకుండా రెండు కుటుంబాల ఐక్యతకు నాంది పలికే పవిత్ర బంధమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో పెండ్లికి ఉన్న ప్రాధాన్యం విశిష్టమైందని, పరస్పర గౌరవం, సహనం, ప్రేమతో ముందుకు సాగితే దాంపత్య జీవితం సార్థకమవుతుందని సూచించారు. సమాజ నిర్మాణంలో కుటుంబ వ్యవస్థ కీలకమని గుర్తుచేశారు.
అనంతరం వధూవరుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కొంతసేపు ముచ్చటించారు. కానయపల్లి గ్రామంలో జరిగిన రాములు వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు. కొత్తకోటలో వడ్డే శ్రీనివాసులు మనవడి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొని బాలుడిని దీవించారు.తదుపరి వనపర్తిలో పార్టీ కార్యకర్త, తన ముఖ్య అనుచరుడు సింగనమోని బాలరాజు నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. బాలరాజు దంపతులను సన్మానించారు.
కార్యక్రమంలో స్థానిక నాయకులు వనం రాములు, దిలీప్ రెడ్డి, వాకిటి శ్రీధర్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, విశ్వేశ్వర్, కృష్ణయ్య, యాదయ్య సాగర్, నందిమల్ల అశోక్, నందిమల్ల రమేష్, ఎండి గౌస్, వహీద్, సంపత్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు శంకర్ నాయుడు, రాజశేఖర్, సాయినాథ్, వేణు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, మధు, అంజి, వెంకటేష్, గిరి, నగేష్, మూర్తి, వసంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులతో కలిసి భోజనంలో పాల్గొన్నారు.

# సుంకిశాల గ్రామంలో ఆర్థిక సాయం అందజేత

- సర్పంచ్ సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి

**వలిగొండ ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకి శాల గ్రామంలో ఆదివారం రోజునఈర్లపల్లి నర్సమ్మ అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకుని గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ పైళ్ల సంధ్యా రాణి ఉపేందర్ రెడ్డి గార్లు నర్సమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు మరియు 5000/వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుమారులు స్వామి & రాములుకి అందజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగా జగన్ గ్రామ పెద్దలు ,మంగ బాలయ్య,కొండే కిష్టయ్య,పోలేపల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.







# సి.ఎం. కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**వలిగొండ ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

నల్గొండ జిల్లా మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలో భాగంగా లోతుకుంట మోడల్ స్కూల్ విద్యార్థులు ఖో ఖో పోటీలో నలుగురు విద్యార్థులు A.లోకేష్ కుమార్, D.ప్రశాంత్ కుమార్, P.నిఖిల్, K.ప్రణీత్ సాయి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు ఫిజికల్ డైరెక్టర్ జి ఐలయ్య ఆదివారం తెలిపారు వీరిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి జలంధర్ రెడ్డి మండల విద్యాధికారి ఎస్ భాస్కర్ ఎస్సై యుగంధర్ గౌడ్ పాఠశాల ప్రిన్సిపాల్ రయి సున్నీస బేగం మరియు ఎస్ఎంసి చైర్మన్ పాక సరిత గ్రామ సర్పంచ్ రాములు ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకటయ్య పల్లి ఇండిపెండెంట్ గ్రామ సర్పంచ్ రామాంజనేయులు గారు, వార్డ్ మెంబెర్స్

**దేవరకద్ర ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన ఇటీవల ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన సర్పంచ్ రామాంజనేయులు మరియు ఉప సర్పంచ్ పింజరి మోహన్ వార్డ్ మెంబర్లు బండి రమేష్, కుమ్మరి మణెమ్మ, సక్కెర బాలమ్మ గారు, బుడగ జంగం రంగయ్య, కావాలి చంద్రకళ, పింజారి మల్లికార్జున్ మరియు గ్రామ నాయకులు సేవకుల నారాయణ, గోవర్ధన్ రెడ్డి, కొత్త ఉప్పరి ఆంజనేయులు, పెద్ద కాశన్న, కురువ సంఘం అధ్యక్షులు శివ, పెద్ద కురువ రాములు, మాజీ ఉపసర్పంచ్ చంద్రమ్మ యాదయ్య, మామిళ్ళ నరేష్, కుమ్మరి కిషోర్ గారితో పాటు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, వెంకటయ్య పల్లి గ్రామస్తులు..నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జియంఆర్ అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జియంఆర్ పెద్ద ఎత్తున నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నచ్చి, అభివృద్ధిలో భాగ్యస్వాములు అవ్వాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండలం నాయకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# ఈసీఐఎల్ ఎక్స్ రోడ్‌లో 'అరైవ్ అలైవ్' అవగాహన

**కాప్రా,ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం):**

రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన అరైవ్ అలైవ్ క్యాంపెయిన్-2026 ఫేజ్-2 లో భాగంగా కుషాయిగూడ పోలీసులు ఆదివారం ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నిమ్మ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు లేన్ క్రమశిక్షణ పాటించాలని, ఓవర్‌టేకింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు, మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 నుంచి 60 మంది పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ నిమ్మ సుధాకర్ రెడ్డి, ఎస్ఐ కే. సతీష్ , పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా, ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ఫిబ్రవరి 22 నుంచి 28 వరకు ఏడు రోజుల పాటు అరైవ్ అలైవ్ క్యాంపెయిన్-2వ దశ నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.



# నిధులు మంజూరు చేయాలని వినతి

**కాప్రా,ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**



ఉప్పల్ నియోజకవర్గంలోని పెండింగ్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వివిధ కాలనీలలో సీసీ రోడ్లు, డ్రెయిన్‌లు, కమ్యూనిటీ హాల్స్, శ్మశానవాటికల అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తక్షణమే నిధులు కేటాయించాలని కోరారు.

# జూబ్లీహిల్స్‌లో రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**



జూబ్లీహిల్స్, రోడ్ నంబర్ 45లో ఆదివారం రోడ్డు ప్రమాదం జరగడంతో మూడు కార్లు దెబ్బతిన్నాయి. రోడ్డు నంబర్ 45లో అతివేగంగా ప్రయాణిస్తున్న ఫెరారీ కారు డివైడర్ అదుపు తప్పి డివైడర్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి...రోడ్డుకు అవతల వైపు వస్తున్న కారుపైకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో అవతలివైపు ఉన్న కారును ఢీకొట్టగా, ఆ కారు మరో కారును ఢీకొట్టింది. దీంతో మూడు కార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి, ఫెరారీ కార్ ముందు భాగం నుజ్జునుజ్జుఅయింది. కార్లు ఢీకొట్టిన ప్రమాదంలో పలువురికి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. కారు ప్రమాదం జరగడంతో రోడ్డు నంబర్ 45లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డు ప్రమాదం వల్ల రోడ్ నంబర్ 45 నుంచి కేబుల్ బ్రిడ్జి వైపు, అదే విధంగా కేబుల్ బ్రిడ్జి నుంచి రోడ్ నంబర్ 45వైపు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్‌ను దారి మళ్లించారు. వాహనదారులు ఈ మార్గాల్లో తప్పించి ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని కోరారు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## బాన్సువాడలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**కామారెడ్డి జిల్లా,ఫిబ్రవరి 22 (ప్రజాస్వరం):**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న సంఘటన నేపథ్యంలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులను జిల్లా పోలీస్ శాఖ తక్షణమే అదుపులోకి తీసుకువచ్చినది.సంఘటన జరిగిన వెంటనే అదనపు బలగాలను మోహరించి, కేవలం మూడు గంటల్లోనే పరిస్థితిని పూర్తిగా నియంత్రించడంలో పోలీసులు విజయవంతమయ్యారు.ప్రస్తుతం పట్టణంలో పరిస్థితి పూర్తిగా యథాస్థితికి చేరుకుంది.సీసీటీవీ ఫుటేజ్ సోషల్ మీడియా ద్వారా లభించిన ఆధారాల ప్రకారం మొత్తం 42 మంది వ్యక్తులను గుర్తించగా, ఇప్పటివరకు 19 మంది నిందితులను అరెస్టు చేయడం జరిగింది. మిగతా వ్యక్తులను కూడా త్వరలోనే గుర్తించి చట్టం ముందు హాజరు పరచడం జరుగుతుంది.ఈ ఘటనలో పాల్గొన్న వారందరి పై కమ్యూనల్ సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి, భవిష్యత్తులో కఠిన నిఘా కొనసాగించబడుతుంది.ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత బలోపేతం చేయడం మరియు శాంతిభద్రతల పట్ల విశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా యం రాజేష్ చంద్ర ఐపిఎస్ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఈ ఫ్లాగ్ మార్చ్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై ఓల్డ్ వీక్లీ మార్కెట్, గోల్డ్ షాప్ ప్రాంతం,జెండా గల్లి, ఓల్డ్ షేక్ చాంద్ హోటల్,మున్సిపల్ ఆఫీస్ ప్రాంతం మీదుగా ఇస్లాంపూర్, గౌలిగూడ,హనుమాన్ టెంపుల్, హర్షత్ కాలనీ, రిలయన్స్ మరియు రిలయన్స్ స్మార్ట్ ఏరియా,తాడ్కోల్ చౌరస్తా, బస్టాండ్ ప్రాంతాల మీదుగా తిరిగి పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది.ఈ ఫ్లాగ్ మార్చ్‌లో సుమారు 120 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో సుమారు 6 కిలోమీటర్ల మేర పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర ఐపిఎస్ మాట్లాడుతూ బాన్సువాడలో జరిగిన సంఘటనకు సంబంధించి చట్ట విరుద్ధంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాము. బాన్సువాడ పట్టణంలో బలవంతపు బంద్‌కు పాల్పడిన వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేయబడ్డాయి.అదేవిధంగా, సోషల్ మీడియా వేదికల ద్వారా సమాజంలో అశాంతి సృష్టించే విధంగా తప్పుడు, ప్రేరేపిత లేదా రెచ్చగొట్టే సమాచారాన్ని ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించాము. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదు.సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారాలు చేయడం, వదంతులు వ్యాప్తి చేయడం తీవ్రమైన నేరం. వాట్సాప్ వంటి వేదికలలో ప్రసారం అవుతున్న అసత్య సమాచారాన్ని గ్రూప్ నిర్వాహకులు వెంటనే తొలగించాలి. తప్పుడు సమాచారాన్ని పంపిన వారిని కూడా నేరానికి పాల్పడిన వారిగానే పరిగణించి చర్యలు తీసుకుంటాము.ఈ ఘటనకు సంబంధించి నిజామాబాద్, నస్రుల్లాబాద్ మరియు సంగారెడ్డి ప్రాంతాల్లో కూడా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబడ్డాయి. అన్ని కేసులలో కూడా విచారణ వేగవంతంగా కొనసాగుతోంది.పట్టణంలో శాంతి, సామరస్యాలను కాపాడటం ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలి. ఆస్తి నష్టం జరిగిన బాధితులు నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు నమోదు చేయాలి. అందిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము. పరిస్థితి సాధారణ స్థితికి రావడానికి సహకరించిన ప్రజలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి,ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు,ఎస్హెచ్ఓ శ్రీధర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి,రూరల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య,ఇన్స్పెక్టర్లు,ఎస్సైలు,ఆర్ఎస్ఐలు మరియు పోలీసులు పాల్గొన్నారు.







## పినపాక ప్రగతి శిల్పి..ప్రజా హృదయ నేత : శ్రీ పాయం వెంకటేశ్వర్లు..!!

**బూర్గంపాడు,ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

ఒక నాయకుడి విజయం ఎన్నికల గెలుపులో ఉండదు ఆ గెలుపు తెచ్చిన మార్పులో ఉంటుంది.పినపాక నియోజకవర్గ ముఖచిత్రం నేడు నూతన కాంతులతో వెలుగుతోంది అంటే,అది కేవలం నిధుల ప్రవాహం వల్ల కాదు ఆ నిధులను నియోజకవర్గ వికాసానికి మలచిన శ్రీ పాయం వెంకటేశ్వర్లు అచంచల సంకల్పం వల్ల ప్రగతి పథంలో ఒక దార్శనిక ప్రయాణం.నిధుల సాధనలో అలుపెరుగని పోరాటం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముంగిట నియోజకవర్గ అవసరాలను ఒక గంభీర స్వరంతో వినిపించి,రికార్డు స్థాయి నిధులను రాబట్టడంలో ఆయన చూపిన చొరవ అసాధారణం. పినపాక గడ్డపై వెలుస్తున్న ప్రతి అభివృద్ధి పని ఆయన నిరంతర శ్రమకు సజీవ సాక్ష్యం.

**సంక్షేమమే ఊపిరిగా..**

**ప్రజా సేవయే ధర్మంగా..!!**


అభివృద్ధి అంటే కేవలం సిమెంట్ రోడ్లు,భవనాలు మాత్రమే కాదు పేదవాడి కళ్లలో ఆనందం అని నమ్మే నాయకుడు ఆయన.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ చేరాలని,అర్హులైన ప్రతి బిడ్డకూ న్యాయం జరగాలని ఆయన పడుతున్న తపన ప్రశంసనీయం.నియోజకవర్గ ప్రజల కష్టాల్లో నీడగా, సుఖాల్లో తోడుగా ఉంటూ రేయింబవళ్లు ప్రజల కోసం పరితపించే ఒక నిస్వార్థ సేవకుడిగా ఆయన పినపాక చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకుంటున్నారు.

## ప్రియుడితో కలిసి భర్తను కడతేర్చిన భార్య

- రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘటన
- నిద్రిస్తుండగా దిండుతో ఊపిరాడకుండా చేసి భర్తను చంపిన భార్య
- భార్య రాజేశ్వరి, ప్రియుడు శరత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు
- మృతుడి తల్లి ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చిన దారుణ ఘటన

**చేవెళ్ళ ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన నారగూడం కృష్ణ (35), జీడిమెట్లకు చెందిన రాజేశ్వరిని 2018లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చేవెళ్లలోని చంద్రారెడ్డినగర్‌లో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటున్నారు. ఆరు నెలల క్రితం రాజేశ్వరికి శరత్ అనే యువకుడితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడి, అది వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ విషయంపై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో కృష్ణను అడ్డు తొలగించుకోవాలని రాజేశ్వరి, శరత్ నిర్ణయించుకున్నారు. గురువారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చిన కృష్ణతో రాజేశ్వరి గొడవపడింది. అతను నిద్రలోకి జారుకున్నాక, ప్రియుడు శరత్‌కు ఫోన్ చేసి పిలిపించింది. ఇద్దరూ కలిసి కృష్ణ కాళ్లు, చేతులు కట్టేసి, ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేశారు. అనంతరం శరత్ అతని ఛాతీపై బలంగా కొట్టడంతో కృష్ణ మృతి చెందాడు. హత్య తర్వాత ఏమీ తెలియనట్లు నటించిన రాజేశ్వరి, శుక్రవారం ఉదయం తన భర్త పలకడం లేదంటూ ఆసుపత్రికి తీసుకెళ్లింది. అయితే, అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కృష్ణ మృతిపై అనుమానం వ్యక్తం చేసిన అతని తల్లి అంజమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రాజేశ్వరిని విచారించగా అసలు నిజం ఒప్పుకుంది. ఆమె ఇచ్చిన సమాచారంతో ప్రియుడు శరత్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.





## దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**దేవరకద్ర ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

దేవరకద్ర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జియంఆర్ సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, దేవరకద్ర మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ జాకి, మరియు బిఆర్ఎస్ యువ నాయకులు నవీన్ గౌడ్, మున్నూరు నాని, రఘు, వంశీకృష్ణ, రాహుల్ సింగ్, కేశవులు, బోయ విజయ్, విజయ్, జగన్ చారి, డీజే చింటూ, కెంగూరి శివ, బీసు శివ, బండ విజయ్, డిజె శ్రీను, నాగరాజు, బాలరాజు, రేకులంపల్లి శ్రవణ్, అక్షయ్, వేణు, అమూల్నాయక్, నరేష్ నాయక్, వెంకటేష్, హాజీ, టైలర్ హాజీ, కురుమూర్తి, గౌస్, పర్శనాయక్, జంగం వెంకటేష్, నరహరి నాయక్, సచిన్ నాయక్, బన్నీ, వినయ్ కుమార్, జానీ, ఆవేజ్, షోయబ్ తదితరులు మరియు వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దేవరకద్ర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో.... నేడు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జియంఆర్అనంతరం మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రెడిటేషన్ల గడువు మరో నెల పొడిగిస్తాం..

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(ప్రజాస్వ-రం):**


పాత్రికేయ సంఘాల ప్రతిపాదన మేరకే అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. సమస్యలు పరిష్కరించేలోపు మరో నెలపాటు అక్రెడిటేషన్ కార్డుల గడువును పొడిగిస్తామని తెలిపారు. ఆదివారం ఖమ్మం నగరంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రెడిటేషన్, వెబ్‌సైట్ జర్నలిస్టులు, కేబుల్ చానల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటికి టీయూడబ్ల్యూజే ఐజేయూ జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం వినతి పత్రం అందజేసింది. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామ్ నారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల పాత్రియేకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 40వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని, కానీ.. ఇచ్చిన జీవో ప్రకారం చూస్తే 50% కార్డులు కూడా రావనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని తెలిపారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు కఠినంగా ఉన్నాయని చెప్పారు. వెబ్‌సైట్ ఓపెన్ చేస్తే అందులో అడిగే ప్రశ్నలు కార్డులు ఇచ్చేందుకు అడుగుతున్నట్టు లేవనే అభిప్రాయాలు కలుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెబ్‌సైట్ ఫార్మాట్ సులభతరంగా లేదన్నారు. జిల్లా అక్రెడిటేషన్ కమిటీలలో గత సంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ లెటర్ పంపితే కమిషనర్ ఆమోదించి, కమిటీలో సభ్యులుగా తీసుకున్నారని గుర్తు చేశారు. దానిని పక్కన పెట్టి కలెక్టర్లకు ఇప్పుడు అధికారం కల్పించడం అత్యంత విచారకరమన్నారు. పాత పద్ధతినే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జీవో ప్రకారం కలెక్టర్ అందరినీ నామినేట్ చేస్తారనే ఉందని , ఇది సాధ్యం కాదని, కలెక్టర్‌కు కొత్త చిక్కులు తెచ్చి పెడుతుందని పేర్కొన్నారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ చానల్స్, డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు తగ్గుతున్నాయని తెలిపారు. దీంతో ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో జర్నలిస్టులు ఉన్నారని పేర్కొన్నారు. చిన్న పత్రికల వారు కూడా తమకు గతంలో మాదిరిగా కార్డులు రావని ఆందోళనలో ఉన్నారని చెప్పారు. కేబుల్ చానల్స్ జర్నలిస్టులకు అన్యాయమే జరుగుతుందని స్పష్టంచేశారు. గతంలో కార్డులు పొందినవారు కూడా ఈసారి కార్డులు రావనే అందోళనకు గురవుతున్నారని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి... యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రెడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అక్రెడిటేషన్‌ల కోసం దరఖాస్తుకు ఉద్దేశించిన వెబ్‌సైట్‌ను కూడా సరళతరం చేస్తామని చెప్పారు. అక్రెడిటేషన్ల గడువు మరో నెల పొడిగిస్తామని చెప్పారు. పాత్రికేయులు, జర్నలిస్టు సంఘాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. అర్హులందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మోయినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ తదితరులు ఉన్నారు.



## ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు...

**హైదరాబాద్ ఫిబ్రవరి 22(ప్రజాస్వరం):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి, సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్ వేటును మరోసారి పొడిగించింది. ఆయనపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ ముగిసే వరకు లేదా ఆయన పదవీ విరమణ చేసే తేదీ వరకు (ఏది ముందైతే అది) సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1993 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సునీల్ కుమార్ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ అడిషనల్ డీజీగా, ఆ తర్వాత సీఐడీ చీఫ్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో, అప్పటి నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలపై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆయనపై క్రిమినల్ కేసు (క్రైమ్ నెం. 187/2024) నమోదైంది. ప్రస్తుతం ఈ కేసు ఏసీబీ కోర్టులో విచారణ దశలో ఉంది. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో సునీల్ కుమార్‌ను తిరిగి సర్వీసులోకి తీసుకుంటే సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని, దర్యాప్తు పారదర్శకంగా సాగేందుకు సస్పెన్షన్ పొడిగింపు తప్పనిసరి అని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వీటితో పాటు, ప్రభుత్వ అనుమతి లేకుండా 2020 నుంచి 2024 మధ్య పలుమార్లు విదేశాలకు వెళ్లడం, అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలపై కూడా ఆయన ఏసీబీ విచారణను ఎదుర్కొంటున్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్ (డిసిప్లిన్ & అప్పీల్) రూల్స్, 1969లోని రూల్ 3(3) ప్రకారం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సునీల్ కుమార్ పదవీ విరమణ తేదీ 2026 జూన్ 30 కావడంతో, అప్పటివరకు కేసుల విచారణ పూర్తికాకపోతే ఆయన సర్వీసులో చేరకుండానే రిటైర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-235, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/23, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2306/17154, CELL : 8008609999